ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -282 పేజీలు - 04 వెల - 06/- సోమవారం 13 జనవరి 2025

# ఇంటింటికీ పైపులైన్ గ్యాస్

- విదేశాలకూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతులు
- ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
తిరుచానూరులో ఇంటింటికి పైపులైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. పలువురు న్యాచురల్ గ్యాస్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఓ వినియోగదారుని ఇంట్లో చంద్రబాబు స్టవ్ వెలిగించి టీ తయారు చేశారు. పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య వ్యత్యాసం గురించి వినియోగదారుడిని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ%%% 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. గతంలో గ్యాస్ ఉచితంగా అందంచిన ఘనత టీడీపీదే అని అన్నారు. “నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి.. 24 గంటలు గ్యాస్ సరఫరా చేసేందుకు నేరుగా పైపులైన్ ద్వారా న్యాచురల్ గ్యాస్ సరఫరా ప్రారంభించాం” అని సీఎం చంద్రబాబు అన్నారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రతి ఇంటికి గ్యాస్ సరఫరా చేసేందుకు ఐదు కంపెనీలను సంప్రదించామని సీఎం చంద్రబాబు తెలిపారు. పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామన్నారు.



ఇంటింటికి గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్య ప్రణాళికలు రూపొందించామన్నారు. దాదాపు 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారనుందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో 40 శాతం గ్యాస్ అందుబాటులో ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని.. భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతులు కూడా చేస్తామన్నారు.

## తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వ తీరు
# అత్యంత దుర్మార్గం

**ఇటీవల తిరుమలలో తొక్కిసలాట ఆరుగురు శ్రీవారి భక్తుల మృతి**
**తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన జగన్**



తిరుపతి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టీటీడీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా తొలిసారిగా తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారని, కానీ ఈ ఘటనకు బాధ్యులపై చర్యల విషయంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు. ఈ ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం ఉందని... టీటీడీ కార్యకలాపాలు, వ్యవహారాలపై పూర్తి నియంత్రణ ఉన్న టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యం ఉందని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు పోలీసులందరినీ తన కుప్పం పర్యటనలో పెట్టుకున్నారని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యం ఉందని విచారణలో తేలినప్పటికీ, వారిని కూటమి ప్రభుత్వం విడిచిపెట్టిందంటే దానర్థం ఏమిటి.. ఈ ఘటనను చంద్రబాబు ప్రభుత్వం తేలిగ్గా తీసుకుందనే కదా అర్థం అని జగన్ ధ్వజమెత్తారు. సంబంధం లేని వారి సస్పెండ్ చేశారని, అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అధికారిని బదిలీతో సరిపెట్టారని, కొందరిపై అసలు చర్యలే లేవని విమర్శించారు. సీఎం ఈ ఘటనపై తూతూమంత్రంగా చర్యలు తీసుకుని అదే పెద్ద శిక్ష అన్నట్టుగా చిత్రీకరిస్తుంటే, మరోవైపు డిప్యూటీ సీఎం క్షమాపణ చెబితే చాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రీన్ కో ప్రాజెక్ట్ చంద్రబాబు విజన్ కు
# నిజమైన నిదర్శనం..

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్




కర్నూల్ ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
కర్నూల్ జిల్లాలోని ఓర్వకల్లు మండలం పిన్నాపురం దగ్గర నిర్మించిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు దేశానికే తలమానికమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు. ఈ ప్రాజెక్టును 2014లో తమ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకున్న ముందు చూపుతో రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. 2018లో గ్రీన్ కో ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్.. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుందన్నారు. సీఎం చంద్రబాబు విజన్ కు ఈ ప్రాజెక్టు ఒక నిదర్శనం అన్నారు. అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్టు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విజన్ అని చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. నిజం చెప్పాలంటే గత వైసీపీ గవర్నమెంట్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎన్నో ఇబ్బందులు సృష్టించిందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన పలు అనుమతులు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం ఎంతో జాప్యం చేసిందన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టును సరైన విధంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆలోచన కూడా వైసీపీకి లేదన్నారు. ప్రజలందరికీ వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. అప్పటి జీవో కాపీని చూస్తే విషయం అందరికీ తెలుస్తుందన్నారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గ్రీన్ కో ప్రాజెక్టుకు అడుగులు పడ్డాయన్నారు.

# మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని




జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చిచెప్పారు. ‘వికసిత్ భారత్’ స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన ‘వికసిత్ భారత్ యువ నేతల చర్చ’ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు. “1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చుకునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మలవిసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది’ అని మోదీ తెలిపారు.

## పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా
# దావోస్‌కు ఏపీ సీఎం !




అమరావతి, జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ప్రత్యేక బృందం దావోస్‌లో పర్యటించనుంది. ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో పాల్గొననుంది.
భాగంగా రాష్ట్రంలోని మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, సులువుగా అనుమతులు ఇవ్వడం, మానవ వనరుల లభ్యత వంటి వాటిని వివరించి, పెట్టుబడిదారులను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేయనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని 8 మంది బృందంలో మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ముఖ్యమంత్రి చీఫ్ సెక్యూరిటీ అధికారి శ్రీనాథ్ బండారు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఐ అండ్ సీ శాఖ కార్యదర్శి డా. యువరాజ్, ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ సీఈవో సీఎం సాయికాంత్ వర్మ, కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ దావోస్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆరు నెలల్లో 3,750 కి.మీ రోడ్లు..

## 22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్



అమరావతి, జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్యమైన మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం 1,800 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తే, తాము ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లల్లో 268 మినీ గోకులాలు నిర్మిస్తే.. తాము 22,500 నిర్మించామని వెల్లడించారు. పీవీటీజీ ఇళ్ల కోసం గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

# యువత దేశానికి విలువైన సంపద

## - స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు






కర్నూలుబీ ప్రతినిధి జనవరి12 (రిపబ్లిక్ న్యూస్): స్వామి వివేకానందుని మాటలు తారకమంత్రాలుగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, రాజ్ విహార్ కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏటా జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని నిర్వహించుకుకుంటామని, అదేరోజు వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుంటారన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదే అని, దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి యువత పాటుపడాలని సూచించారు. యువత స్వామి వివేకానందమార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. ప్రపంచంలో ప్రతి దేశం, ప్రతివ్యక్తి స్వామి వివేకానందుడిని ఎంతగానో గౌరవిస్తారని, దానికి కారణం వివేకానంద భారతదేశం తరపున అమెరికా వెళ్లి తన మాట తీరుతో అక్కడి ప్రజలందరి చేత శభాష్ అనిపించుకున్నారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వం కచ్చితంగా మారుతుందన్నారు.

# మెరుగైన పారిశుద్ధ్యానికి ప్రజల భాగస్వామ్యం కీలకం

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. కొత్తపేట, రాజ్ విహార్ కూడలి, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తప్పనిసరిగా నగరపాలక వాహనాలకే అప్పగించాలని, మురుగు కాలువల్లో వేయవద్దని కోరారు. మురుగు కాలువలపై శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదని, తద్వారా పూడికతీత పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు.

# "నిరాశ్రయుల వసతి గృహ ములో స్వామి వివేకానంద జయంతి

## రాయలసీమ శకుంతల





కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు నగరములో అశోక్ నగర్ పంపుహౌసు ఎదురుగా ఉన్న నిరాశ్రయ వసతి గృహ ములో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాల వేసి.. రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థపాక అధ్యక్షురాలు, జాతీయ బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ...

భారతదేశ ఖ్యాతిని ఖండంతరాలకు ఇముడింపజేసిన వివేకనందుడే యువతకు స్ఫూర్తి ప్రధాత "కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు పడినా లేస్తున్నందుకు...నేటి యువతరానికి వివేకనంద చెప్పినటువంటి మాటలే ఎంతో స్ఫూర్తిదాయకం వ్యక్తిగత జీవితంలో తమ సాధించాల్సినటువంటి గమ్యంలో ఎదురైనటువంటి ఓటమి అవరోధలను దాటడానికి ఆయన మాటలు స్ఫూర్తితో ఎంతోమంది అత్యున్నత స్థాయికి చేరుకోవడం జరిగింది కాబట్టి యువ శక్తితోనే జాతీయ శక్తి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది... ప్రస్తుతం ప్రభుత్వం నిరుద్యోగులకు సరైన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం వల్ల... చాలామంది యువత తొందరగా డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీంతోపాటు చాలామంది యువత మత్తు పదార్థాలకు మద్యానికి బానిస కాకుండా... సరైన లక్ష్యాన్ని కలిగి దేశ అభ్యున్నతికి పాటు పాడాలని మనవి. ఈరోజు దండ వేయడం కాదు యువత అయనను ఆదర్శ%శీ%గా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమములో నిరాశ్రయులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల మానసిక ఒత్తిడి నుంచి రక్షించండి. : ఎస్ఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు అబూబకర్, సహాయ కార్యదర్శి మల్లేష్, ఆర్యన్, నగర కమిటీ సభ్యులు యోగి , పృధ్వీలి మాట్లాడుతూ విద్యార్థులను కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఒత్తిడి నుంచి రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. ఎస్ఎఫ్ఐ బృందం వెళ్లి విద్యార్థులు అడిగితే మార్కులు ఎక్కువ తెచ్చుకొని విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలని విద్యాసంస్థల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని విద్యార్థులు చెప్పారు. కార్పొరేట్ , ప్రైవేట్ విద్యాసంస్థలు తమ లాభం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారులి ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు గుర్తించి విద్యార్థులని మానసిక ఒత్తిడి నుంచి రక్షించాలి, అదేవిధంగా విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కర్నూలు జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు...

## కర్నూలు జిల్లా ఎస్పీ



కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా సోదరులకు కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను ఆదివారం తెలియజేశారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలు నింపాలని కోరారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాల మేలవింపుతో కుటుంబసభ్యులు, ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ జిల్లా ప్రజలకు తెలియజేశారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ బర్త్ డే వేడుకలు

## ఇందిరాగాంధీ ప్రతిరూపమే ప్రియాంక గాంధీ



కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ ప్రతిరూపమే ప్రియాంక గాంధీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రియాంక గాంధీ బర్త్ డే వేడుకల్లో పాల్గొని నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మురళీకృష్ణ గారు మాట్లాడుతూ చిన్నతనంలోనే నానమ్మ ఇందిరా గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కోల్పోయిన మనో ధైర్యంతో జాతీయ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా భరోసానిస్తూ అధికార బిజెపి ఎన్ని కష్టాలు పెట్టినా రాజకీయంగా ఎదుర్కొంటూ మంచి వాక్చాతుర్యము ప్రియాంక గాంధీ భవిష్యత్తు ఉందని భవిష్యత్తులో ఆమె అత్యున్నత పదవులు చేపడతారని, చేపట్టాలని కోరుచున్నామని మురళీకృష్ణ గారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ డివి సాంబశివుడు మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్ కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాజా హుస్సేన్, ఎస్ ప్రమీల, సయ్యద్ నవీద్ ఈ లాజరస్ ఆమన్ ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న బి సుబ్రహ్మణ్యం జాన్ సదానందం ఆర్ ప్రతాప్ రమేష్ నాగన్న రంగస్వామి మహిళా కాంగ్రెస్ మల్లేశ్వరి శ్రీలత మొదలగు పాల్గొన్నారు.

# సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి...

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ప్రజలకు, అధికారులకు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు...సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలాని ఆకాంక్షించిన ఎం.పి.. భోగ భాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగాజరుపుకోవాలని కోరారు...

# కురువల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

## -ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): కురువ కులస్తులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు.. నగరంలో ని ఎం.పి కార్యాలయంలో కల్లూరు మండలం కురువ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువ సామాజిక వర్గానికి చెందిన తాను ఎం.పి గా పోటీ చేసిన సమయంలో కురువలందరూ పార్టీలకు అతీతంగా ఏక తాటి పైకి వచ్చి తన విజయానికి ఎంతగానో శ్రమించారన్నారు.. కుల బంధువులందరికీ ఎప్పటికి రుణ పడి ఉంటానన్న ఆయన..పార్లమెంటులో కురువల సమస్యల పై గళం విప్పుతానన్నారు..ఇక కురువలు రాజాకీయంగా ఎదగాలని, ప్రతి ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని ఎం.పి పిలుపునిచ్చారు.. అనంతరం ఎం.పి నాగరాజు ను కురువ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు , కల్లూరు మండల కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా గుణంపల్లి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): కల్లూరు అర్బన్ 31 వ వార్డు టిడిపి నాయకులు గుణంపల్లి శ్రీనివాసరెడ్డి 37వ జన్మదిన వేడుకలను స్థానిక రాఘవేంద్ర నగర్ సెంటర్లో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. బంధుమిత్రులు అభిమానుల కోలాహలం మధ్య మధ్య కేక్ కట్ చేసి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో బంధుమిత్రులు నాయకులు లోకేశ్వర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, లింగా రెడ్డి, శ్రీనివాసులు, రామిరెడ్డి, సంజీవ, మాలిక్, వీరేష్, దస్తగిరి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానందుడి పట్ల అధికారుల నిర్లక్ష్యం





కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు నగరంలో, జిల్లా,నగర అధికారులు స్వామి వివేకానంద జయంతిని, జాతీయ యువజన దినోత్సవాన్ని విస్మరించినట్లుగా కనిపిస్తున్నది. నేటి వివేకానంద జయంతి రోజున (12-1-2025) ఉదయం వివేకానంద కూడలి లోని, వివేకానంద విగ్రహం వద్ద కు చేరుకున్న స్వచ్ఛంద సంస్థల వారు, ప్రజలు విస్మయానికి గురయ్యారు. గతం లో అక్కడ చేసే పుష్పాలంకరణ వగైరా లేమీ లేక విగ్రహం బోసిపోయివున్నది. పూలదండలు వేయటానికి ఏర్పాటు చేసిన ఇనుప నిచ్చెన క్రింది భాగంలో విరిగి పోయివుండటం చూసి ఖంగు తిన్నారు. పైకి వెళ్ళటానికి భయపడాల్సి వచ్చింది.

ఇతర నాయకుల జయంతి రోజుల్లో రహదారులకడ్డంగా పందిళ్లు వేసి అనేక హంగామా లు చేసే అధికారులు జాతీయ యువజన నాయకుడైన వివేకానందుడి పట్ల ఇంత నిర్లక్ష్యం గా ఎందుకున్నారని ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. సెట్విూరు అధికారిణి మాత్రమే అక్కడ కనిపించారు. అందరూ వెళ్ళిపోయాక,నగర పాలక కమీషనర్ పూలదండ వేయడానికి రావటం ఇక్కడ కొసమెరుపు.

# టిడిపి సభ్యత్వాలలో మొదటి స్థానంలో శ్రీశైలం నియోజకవర్గం.



వెలుగోడు జనవరి 12 రిపబ్లిక్ న్యూస్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో శ్రీశైలం నియోజకవర్గం 65 వేల సభ్యత్వాలతో నంద్యాల జిల్లాలో మొదటి స్థానంలో ఉందని వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షుడు ఖలీల్ ఖాన్ అన్నారు. ఆదివారం నాడుశ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గొల్ల వీధిలో ,103 బూతు లో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించి చారు. నియోజవర్గంలో మొదటి. స్థానంలో వెలుగోడు మండల నిలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, తిమ్మయ్య, తిమ్మారెడ్డి, హరి, శీను తదితరులు పాల్గొన్నకార్యక్రమ.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
సోమవారం 13 జనవరి 2025

## జనవరి 13 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక."రద్దు

### జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్



సోమవారం 13 వ తేదీన భోగి, సంక్రాంతి (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ం

## మహానందిలో కర్నూలు జిల్లా ఎస్పీ పూజలు



**మహానంది, జనవరి 12, (రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మహానందిలో పూజలు నిర్వహించారు. ఈ మేరకు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయానికి వచ్చిన వారికి ఆలయ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి స్వామి అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు.వారివెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## మహానందీశ్వరుడికి అన్నాభిషేకం



**మహానంది, జనవరి12,( రిపబ్లిక్ న్యూస్) :** ధనుర్మాస ప్రయుక్త వార్షిక ఆరుద్ర ఉత్సవం సందర్భంగా మహానందిలో లోక కల్యాణార్థం లింగోద్భవ కాలం నుండి తెల్లవారుజామున 4-00గంటల వరకు శ్రీ మహానందీశ్వర స్వామి వారికి అన్నాభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు చెండూరి రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, అర్చకులు వేద మంత్రాలతో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం పూజలను అత్యంత వైభవంగా చేపట్టారు. పూజా కార్యక్రమాల్లో ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన వారణాసి రామ్మోహన్ రావు దంపతుల ఆర్థిక సహకారంతో అన్నాభిషేకం పూజలు నిర్వహించినట్లు వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహానంది, జనవరి 12, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం గోపవరం గ్రామంలో ఆదివారం 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహానందిలో జడ్జి పూజలు




**మహానంది, జనవరి12,( రిపబ్లిక్ న్యూస్):** మహానంది పుణ్యక్షేత్రంలో బిమవరం పి డి ఎం జడ్జి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామివార్ల దర్శనానికి వచ్చిన వారికి సూపర్డెన్ శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు హనుమంతు శర్మ వేదమంత్రోచ్చారణ మధ్య కండువా కప్పి స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట కానిస్టేబుల్ శేషన్న తదితరులు ఉన్నారు.

## అపహరించబడిన బాలుడు క్షేమముగా లభ్యం...

-గుట్టు రట్టు అవుతుందని తల్లిదండ్రుల ఇంటి వద్దే బాలుడిని వదిలి వెళ్ళిన దుండగలు.

-నిందితుల కోసం గాలింపు చర్యలకు ఆదేశం.

-బాలుడు ఆచూకి కృషి చేసిన పోలీసులను అభినందించిన .... కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
గత నెల 20 వ తేదీన కర్నూలు నాలుగవ స్టేషన్ పరిధిలో కిడ్నాప్ కు గురైన బాలుడి కథ ఎట్టకేలకు సుఖాంతం అయిందని, బాలుడు క్షేమంగా లభించాడని కర్నూలు డిఎస్పి జె. బాబు ప్రసాద్ తెలిపారు. బాలుడి తల్లిదండ్రులను ఆదివారం కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు.ఈ సందర్భంగా బాలుడి కిడ్నాప్ కేసు వివరాలను కర్నూలు డి ఎస్పీ గారు వెల్లడించారు. డిల్లీ ప్రాంతం నుండి వచ్చి కర్నూల్ - కోడుమూర్ శివార్లలో గుడిసెలు వేసుకొని రోడ్డు పై పిల్లల బొమ్మలు అమ్ముకొని జీవించే ఆజిత్ రాథోడ్, అతని భార్య ఆశా, తన పిల్లలతో కలసి జీవిస్తున్నారు. గత నెల 20 వ తేదీన అర్ధ రాత్రి గుడిసెలో నిద్రిస్తుండగా వారి 8 నెలల చిన్న కొడుకు ఆకాష్ రాథోడ్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లుగా కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం లోని పోలీసు అధికారులందరూ బృందాలుగా ఏర్పడి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆవకాశం ఉన్న అన్నీ ప్రాంతాల లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. అనుమానిత మొబైల్ నెంబర్ లను సేకరించి విచారిస్తూ, అనుమానిత వ్యక్తులను తనిఖీ లు చేస్తూ, కర్నూలు జిల్లాతో పాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు.కిడ్నాప్ అయిన బాలుడు పోలీసు చర్యల ఫలితముగా గత రాత్రి సుమారు 11 గంటల ప్రాంతములో తప్పిపోయిన బాలుడు ఆకస్మికముగా తల్లి దండ్రుల ఇంటి కి దగ్గరలో క్షేమముగా కనిపించాడు. పోలీసుల నిర్విరామ చర్యలు చేపట్టడముతో కిడ్నాప్ చేసిన వారు తమ గుట్టు బయట పడుతుందనే భయం తో కిడ్నాప్ అయిన పిల్ల వాడిని తన తల్లి దండ్రుల వద్దనే వదిలి పారిపోయినట్లు ప్రాథమికముగా తెలుస్తుంది.

జిల్లా ఎస్పీ , కర్నూలు పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు , బంధువులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

అయినప్పటికి కిడ్నాప్ చేసిన నిందితుల కోసం పోలీసులు తీవ్రముగా గాలింపు చర్యలు చేపట్టినట్లు మరియు కిడ్నాప్ అయినప్పటి నుండి ఈ రోజు వరకు నిర్విరామ దర్యాప్తు చేసిన కర్నూల్ %×ు% టౌన్ సిఐ మధుసూధన్ గౌడ్ గారిని, %హా×% చంద్రశేఖర్ లను మరియు ఈ గాలింపు చర్యలలో భాగమయిన ఇతర పోలీసు అధికారులను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ , కర్నూలు %ఋూా% జె. బాబు ప్రసాద్ అభినందించారు.

బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితులను త్వరగా పట్టుకొమ్మని సంబందిత పోలీసు అధికారులను కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆదేశించారు.

## ప్రతి మనిషికి క్రమశిక్షణ అవసరం

### జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి





కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు 11 గంటలకు బిర్లా గేట్ లోని కృష్ణకాంత్ ప్లాజా నందు డాక్టర్
బ్రహ్మారెడ్డి హాల్లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సి మహేష్ అధ్యక్షతన పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలకు ట్రైనింగ్ క్లాస్ జరిగినది
ఈ క్లాసులో బోధకుడిగా డాక్టర్ వి బ్రహ్మారెడ్డి హాజరై ఈ సమాజంపై యువతకు ఉండవలసినటువంటి బాధ్యత గురించి తెలియజేశారు నేడు దేశంలోని యువత చెడుమార్గం వైపు ప్రయాణిస్తున్నదని
ఈ దేశానికి వెన్నుముకగా భావించే యువత చెడుమార్గం వైపు పయనిస్తుంటే పాలకులు చోద్యం చూస్తూ ఉన్నారన ఆ వైపున వెళ్లకుండా క్రమశిక్షణతో యువత నడిచినప్పుడే ఈ దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని కమ్యూనిస్టుల పైన ఎంతో బాధ్యత ఉన్నదని పాలకులు అవలంబిస్తున్నటువంటి విధానాలపైన ఎప్పటికప్పుడు ట్రైనింగ్ క్లాస్ ద్వారా శిక్షణ తీసుకొని ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాల్సినటువంటి బాధ్యత మీ పైన ఉన్నదని వారన్నారు, సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలలో కి అడుగుపెట్టిన సందర్భంగా కమ్యూనిస్టు పార్టీలో ఎందరో త్యాగదనులు త్యాగాలు చేసి పార్టీని నడిపించి వెట్టి చాకిరి . బానిసత్వా%శీ%. దౌర్జన్యాలకు. ఫ్యాక్షనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదల పక్షాన నిలిచిన పార్టీ సిపిఐ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం ఎంతో పోరాటం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ పార్టీలో మనమందరం సభ్యులుగా ఉన్నందుకు గర్వపడాలని భవిష్యత్తు కాలమంతా ఉద్యమాల కాలమని ప్రజా సమస్యలను భుజానికి ఎత్తుకొని యువత ముందుకు నడవాలని ఎర్రజెండా చేతపట్టి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సినటువంటి బాధ్యత మీ పైన ఉన్నదని ఇలాంటి ట్రైనింగ్ క్యాంపులు మరెన్నోతీసుకొని ఎప్పటికప్పుడు పాలకుల విధానాలను పసిగట్టి ఎండగట్టి ప్రజలకు తెలియజేయవలసినటువంటి బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాల వైపు నడిపించాల్సినటువంటి బాధ్యత సిపిఐ పార్టీ కార్యకర్తల పైన ఉన్నదని వారు అన్నారు
శిక్షణ తరగతుల లో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర కార్యవర్గ సభ్యులు నాగరాజుఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి రెడ్డి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామచంద్ర మహిళా సమాఖ్య నగర నాయకులు పావని శైలజ సులోచనమ్మ విజయ సిపిఐ నగర్ నాయకులు పుల్లయ్య మహేష్ ప్రసాద్ శ్రీరాములు భాష మరియు పార్టీ నూతన కేడర్ పాల్గొన్నారు .

## ప్రజలపై వేస్తున్న కరెంటు ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలి

### స్మార్ట్ మీటర్లు బిగించడం మానుకోవాలి- సిపిఎం డిమాండ్




కర్నూలు ప్రతినిధి జనవరి 12 (రిపబ్లిక్ న్యూస్):
ప్రజల పైన వేస్తున్న కరెంటు భారాలకు వ్యతిరేకంగా పెంచిన ట్రూ ఆఫ్ కరెంటు చార్జీలను రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు బిగించవద్దని కోరుతూ కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న ఎస్పీ కరెంటు సౌదా దగ్గర సిపిఎం పార్టీ రెండు కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు మాట్లాడుతూ ప్రజలు వారువాడిన కరెంటు బిల్లుకు చార్జీలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022- 23 సంవత్సరం కుగాను 2023- 24 సంవత్సరానికి కరెంటు డిస్కములకు చెల్లించవలసిన 20వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వము చెల్లించకుండా సక్రమంగా కరెంటు బిల్లులు చెల్లించిన ప్రజల పైన ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల పైన భారాలు వేయడం చాలా దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు వైసీపీ ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేస్తుంది ఈ భారాలను తగ్గిస్తామని అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పి మాట తప్పింది. కార్పొరేటు అదాని యొక్క ఆదాయాలు పెంచడం కోసం ఉన్న మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్లు పెడతామంటున్నారు ఈ మీటరు పెట్టడం ద్వారా 15 వేల రూపాయలు అదనంగా వినియోగదారులపైన భారం పడుతుంది . స్మార్ట్ మీటర్ పెడితే సెల్ ఫోన్ కు రీఛార్జ్ చేసుకున్నట్టే కరెంటుకు కూడా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తున్నది. ముందుగానే కరెంటుకు డిపాజిట్ చేయవలసిన పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతం వాడిన తర్వాత కరెంటు బిల్లు చెల్లిస్తున్నాము కానీ స్మార్ట్ మీటర్ పెడితే ముందే డబ్బులు చెల్లించి కరెంటు వాడుకోవాల్సి వస్తుంది. మీ కరెంటు బిల్లును ఒక్కసారి పరిశీలించుకోండి మీరు వాడిన కరెంటు యూనిట్స్ కు మరియు సర్వీస్ ఛార్జి రెండు కలిపి చెల్లించాలి కానీ కరెంటు బిల్లులో ఐదు రకాల చార్జెస్ మీ బిల్లులో వేస్తున్నారు ఇది అన్యాయం కాదా? దీనిని ఎందుకు చెల్లించాలి? అని ఆలోచించండి. 2022-23 సంవత్సరంలో మీరు కరెంటు బిల్లు చెల్లించారా లేదా 2023- 24 సంవత్సరమునకు గాను కరెంట్ బిల్లు చెల్లించార లేదా మీరు కరెంట్ బిల్లు చెల్లించి ఉంటే మళ్ళీ ఈ బిల్లులు అదనంగా ఎందుకు వేస్తున్నారు.ఒక్కసారిఆలోచించండి ఈ విధంగా వసూలు చేయడం చాలా దుర్మార్గం ప్రజలు అందరు చైతన్యవంతంగా ఐక్యంగా ఈ కరెంటు భారాలకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.